# దేవుని ఉద్దేశాలకు జన్మనివ్వడం



ఆశిష్ రాయిచూర్

ఉచిత పంపిణీ కోసం మాత్రమే

ఆల్ పీపుల్స్ చర్చ్ & వరల్డ్ & ట్రీచ్, బెంగళూరు, ఇండియా ముద్రించి పంపిణీ సింది.
మొదటి ఎడిషన్ ముద్రించబడింది: ఫిబ్రవరి 2002
సవరించిన డిజిటల్ ఎడిషన్: మే 2020
మొదటి తెలుగు ఎడిషన్: ఫిబ్రవరి 2021

Contact Information:
All Peoples Church & World Outreach,
# 319, 2nd Floor, 7th Main, HRBR Layout, 2nd Block,
Kalyan Nagar, Bangalore 560 043 Karnataka, INDIA

Phone: +91-80-25452617
Email: bookrequest@apcwo.org
Website: **apcwo.org**

Unless otherwise indicated, all Scripture quotations are taken from the Holy Bible, New King James Version. Copyright © 1982 by Thomas Nelson, Inc., Used by permission. All rights reserved.

Biblical definitions, Hebrew and Greek words and their meanings are drawn from the following resources:

Thayer's Greek Definitions. Published in 1886, 1889; public domain.
Strong's Hebrew and Greek Dictionaries, Strong's Exhaustive Concordance by James Strong, S.T.D., LL.D. Published in 1890; public domain.
Vine's Complete Expository Dictionary of Old and New Testament Words, © 1984, 1996, Thomas Nelson, Inc., Nashville, TN.

ఆర్థిక భాగస్వామ్యం
మా ఈ ప్రచురణలను ఆల్ పీపుల్స్ చర్చ్ సభ్యుల, భాగస్వాముల, స్నేహితుల ఆర్థిక సహకారంతో ముద్రించి ఉచితంగా పంపిణీ చేయడం సాధ్యపడుతున్నది. ఈ ప్రచురణ ద్వారా మీరు మేలు పొందినట్లయితే ఆల్ పీపుల్స్ చర్చ్ ద్వారా ప్రచురితమౌతున్న ఈ పుస్తకాల ముద్రణ, పంపిణీ కోసం ఆర్థికంగా సహకరించి తోడ్పడవలసిందిగా మిమ్మల్ని ఆహ్వానిస్తున్నాము. మీ విరాళాలు ఏ విధంగా ఇవ్వాలి అని తెలుసుకోడానికి apcwo.org/give వెబ్‌సైట్ చూడండి. లేక, ఈ పుస్తకం చివరిలో "ఆల్ పీపుల్స్ చర్చ్‌తో భాగస్వామ్యం" అనే పేజీ చూడండి. కృతజ్ఞతలు !

మెయిలింగ్ జాబితా
ఆల్ పీపుల్స్ చర్చి నుండి ఉచిత పుస్తకాలు విడుదలైనప్పుడు తెలియజేయడానికి, మీరు apcwo.org వద్ద మా మెయిలింగ్ జాబితాకు చందా పొందవచ్చు

# దేవుని ఉద్దేశాలకు జన్మనివ్వడం

# విషయసూచిక

1. పరిచయం ........................................................................ 1
2. ‘‘మరియ అద్భుతం’’ నుండి పాఠాలు ........................................................................ 2
3. నీలో దాగిన సంపద ........................................................................ 6
4. ప్రార్థన ద్వారా జన్మనివ్వడం ........................................................................ 9
5. పలుకబడిన మాట ........................................................................ 12
6. శ్రద్ధగల పని ........................................................................ 14

# 1. పరిచయం

దేవుడు తన ఉద్దేశాలను భూమిమీదకు విడుదల చేయాలనుకున్నప్పుడు, దేవదూతలను వాడుకున్న సందర్భాలున్నాయి. కాని చాలా తరచుగా, ఆయన వాటిని మానవ పాత్రల ద్వారా విడుదల చేస్తాడు. దీని అర్థం ఏమిటంటే, భూమి మీద ఆయన ఉద్దేశాలు, నీవంటి, నావంటివారి ద్వారా విడుదల అవుతాయన్న మాట!

నీవు దేవునితో నడుస్తూ ఉండగా, నీ ద్వారా ఈ భూమి మీదకు ఆయన విడుదల చేయాలని కోరుకుంటున్న ప్రణాళికలు, ఉద్దేశాలు నీవు కనుగొంటావు. వీటిలో కొన్ని 'దేవుని కుమారుడు కన్యక ద్వారా జన్మించడం' అన్నంత విపరీతమైన ప్రాముఖ్యత గలవిగా ఉంటే, మరికొన్ని `ఎవరూ వినని ఒక మారుమూల గ్రామంలో ఒక నర్సరీ స్కూలు స్థాపించడం' లాంటి చిన్నవిగా ఉంటాయి. కాని ప్రతీదీ భూమి మీద విడుదలయ్యే దేవుని కార్యమే.

ఈ పుస్తకంలో భూమిమీద దేవుని ఉద్దేశాలకు జన్మనివ్వడం అనే అంశంపై కొన్ని విలువైన ఆలోచనలు పొందుపరచ బడ్డాయి. కాబట్టి, నీ జీవితం ద్వారా దేవుని కార్యాలను విడుదల చేస్తూ సాగిపో!

# 2. ''మరియ అద్భుతం'' నుండి పాఠాలు

**యెషయా 7:14**
**కాబట్టి ప్రభువు తానే యొక సూచన మీకు చూపును. ఆలకించుడి, కన్యక గర్భవతియై కుమారుని కని అతనికి ఇమ్మానుయేలను పేరు పెట్టును.**

''మరియ అద్భుతాన్ని'' మీరు గమనిస్తుండగా, భూమిపై దేవుని కార్యాన్ని విడుదల చేయడానికి కొన్ని ఆలోచనలు ఈ కింద చూద్దాం.

## నియమిత కాలంలో భూమి మీదకు విడుదల కావడం

ఈ లోకంలోనికి దేవుని కుమారుడు జన్మించడం గురించి ఏదేను తోటలో దేవుడే ప్రవచించాడు, ''నీకును స్త్రీకిని, నీ సంతానమునకు ఆమె సంతానమునకును వైరము కలుగజేసెదను. అది నిన్ను తలమీద కొట్టును, నీవు దానిని మడిమె మీద కొట్టుదువు'' (ఆది 3:15). యెషయా వంటి ఇతర ప్రవక్తలు కూడా ఆయన రాకగురించి ప్రవచించారు. అయినప్పటికినీ ఈ లోకంలోనికి రక్షకుని పంపడానికి దేవుడు ఏమాత్రం తొందరపడినట్లు కనిపించదు. ప్రవచనం చెప్పిన సుమారు 4000 సంవత్సరాల తర్వాత ''కాలము పరిపూర్ణమైనప్పుడు దేవుడు తన కుమారుని పంపెను. ఆయన స్త్రీయందు పుట్టి,... ధర్మశాస్త్రమునకు లోబడినవాడాయెను'' (గలతీ 4:4,5). దేవుడు తన కార్యాన్ని ఎల్లప్పుడూ నియమించ బడిన సమయంలోనే విడుదల చేస్తాడు. నీ ద్వారా విడుదల చేయాలనుకున్న ప్రతి కార్యాన్ని, నియమింప బడిన సమయంలో మాత్రమే విడుదల చేయాలని దేవుడు కోరుతున్నాడు.

## సాధారణమైన ప్రజల ద్వారా విడుదల

దేవుడు తన కుమారుని ఈ లోకంలోనికి పంపాలనుకున్నప్పుడు, ఆయన కన్యకయైన మరియ అనే ఒక యౌవన యూదయ స్త్రీని ఎంచుకున్నాడు. లోకంలోనికి రక్షకుని పంపించడం అనే ఎన్నడూ చేయని అత్యంత ముఖ్యమైన కార్యాన్ని దేవుడు చేస్తున్నపుడు, దానిని ఆయన ఒక యవ్వన కన్యకకు అప్పగించాడనే విషయం గమనిస్తే చాలా ఆశ్చర్యంగా అనిపిస్తుంది. దేవుడు ఎంత ధైర్యం చేశాడో కదా! మరియ గర్భంలో ఉన్న శిశువుకు ఏదైనా అయివుంటే? గర్భస్రావం చేయించుకోమని ఎవరైనా మరియను బలవంతం చేసివుంటే? ఆమెకు అనుకోకుండా గర్భస్రావం అయివుంటే? చరిత్రలో ఆమె జీవించిన కాలంలో వివాహానికి ముందు గర్భం ధరించిన స్త్రీని రాళ్ళతో కొట్టి చంపేవారు. ఒకవేళ ఆమెను అలా రాళ్ళతో కొట్టి చంపేసి వుండివుంటే? అప్పుడు లోకరక్షకుని పరిస్థితి ఏమిటి? మానవాళికి ఏమైయుండేది? వైఫల్యాలకు ఇన్ని అవకాశాలు ఉన్నప్పటికీ, అత్యంత గొప్ప కార్యాన్ని చేయడానికి ఒక యవ్వన కన్యకను నమ్మే ధైర్యం చేశాడు దేవుడు. దీనిని చేయగలిగిన దేవుడు, కోట్లాదిమందికి సువార్తను ప్రకటించడం, రోగులను స్వస్థపరచడం, చెరలో ఉన్నవారికి విడుదలనివ్వడం, దేశములను

స్పష్టపరచడం వంటి ఎలాంటి కార్యాలకోసమైనా, నీలాంటి, నాలాంటి వారికి అప్పగించడానికి ఆయన ధైర్యం చేస్తాడు. సామాన్యమైన మనుషులకు తన కార్యాలను అప్పగించడానికి దేవుడు భయపడడు. నిజానికి తన కార్యాలను లోకంలో విడుదల చేయడానికి ఆయన సామాన్యులనే ఎంచుకున్నాడు.

## ఆయన ఆత్మద్వారా మాత్రమే జన్మించి నిర్మలమైన వారుగా ఉండాలి

దేవుని కుమారుడు మరియ గర్భవాసి కావడం అసాధారణమైన కార్యం, కేవలం పరిశుద్ధాత్మ ద్వారా జరిగిన కార్యం. గర్భధారణ మనిషి గర్భంలో జరిగినప్పటికీ, అది అద్భుతం ద్వారా జరిగింది. ఈ గర్భధారణలో ఎలాంటి మానవ ప్రమేయం లేదు. ''పరిశుద్ధాత్మ నీ మీదికి వచ్చును, సర్వోన్నతుని శక్తి నిన్ను కమ్ముకొనును గనుక పుట్టబోవు శిశువు పరిశుద్ధుడై దేవుని కుమారుడనబడును'' అని దేవదూత మరియతో చెప్పాడు (లూకా 1:35). మనద్వారా దేవుడు చేయాలనుకున్న ప్రతి కార్యం ఆయన ఆత్మ ద్వారా పుట్టిందై ఉండాలి. అది మన సాధారణ సామర్థ్యం, శక్తిద్వారా జరిగినప్పటికీ, అది ఆత్మద్వారా ధారణ పొందినదై ఉండాలి. శరీరం ద్వారా పుట్టింది శరీరం, ఆత్మద్వారా పుట్టింది ఆత్మయై ఉంటుంది. అది ఎంత ఆధ్యాత్మికమైన కార్యంగా కనిపించినప్పటికీ, మనం కేవలం మానవ తర్కం, ఊహ లేక ఆవిష్కరణ ద్వారా మాత్రమే ఒక కార్యాన్ని ఆరంభించి, అది యథార్థమైన దేవుని కార్యంగా ఉండాలని ఆశించలేం. ఆ కార్యం పరిశుద్ధాత్మ ద్వారా పుట్టకపోతే, అది ఎంత భక్తిగల కార్యంగా కనిపించినా, ఇంకా శరీర సంబంధమైన కార్యమే అవుతుంది. దేవుడు శరీరకార్యాలకు తన అభిషేకాన్ని ఇవ్వడు (నిర్గమ 30:32).

## అది ఇబ్బందికి కారణం కావచ్చు

లోకరక్షకుడు జన్మించడానికైన మానవపాత్రగా ఉండడం మరియకు ఎంత ఘనతో! అయినప్పటికీ, ఆమె ఎంత ఇబ్బందిగల పరిస్థితిలో ఉందో. ఆమె వివాహం కాని యువతి. కాని గర్భం ధరించింది. నిజమే, ఆమె గర్భం ధరించింది స్వయంగా దేవుని కుమారుడ్నే, కాని ఆమె కుటుంబం, స్నేహితులు ఆమె వివరణ స్వీకరిస్తారా? పరిశుద్ధాత్మ కార్యంద్వారా తాను గర్భవతినయ్యాననే ఆమె వివరణను వారు నమ్ముతారా? తన కుమారుణ్ణి ఈ లోకంలో ఆమెద్వారా ''జన్మింప'' జేయాలని దేవుడు కోరుకున్నపుడు, ఆయన మరియను ఇంత ఇబ్బందికరమైన పరిస్థితిలో ఎందుకు పెట్టాల్సివచ్చింది?

ఇందులో మనందరికీ ఒక పాఠం ఉంది. చాలాసార్లు దేవుడు మనకు అప్పగించిన పనిని కొనసాగిస్తున్నపుడు, అది మన ఇబ్బందికి కారణం కావచ్చు. మనలో, మనద్వారా దేవుడు చేస్తున్న కార్యాన్ని అందరూ అర్థం చేసుకోరు. మనమాయన పనిచేస్తున్నందుకు తృణీకరించబడి, విసర్జింప బడవచ్చు. ''శరీరం'' మరణించేటట్లు, చాలాసార్లు మనం ఇలాంటి పరిస్థితిగుండా వెళ్ళడానికి దేవుడు అనుమతిస్తాడు. ఇది మనం తగ్గడానికి, దేవుని కుమారుడు హెచ్చడానికి కారణం అవుతుంది. ప్రభువైన యేసును గూర్చిన సాక్ష్యాన్ని, ఆయన మన ద్వారా చేస్తున్న కార్యాన్ని సిగ్గుపడకుండా చేయడం మనం నేర్చుకుంటాం.

దేవుని అసాధారణ కార్యం తరచూ సాధారణమైన, మామూలు ప్రక్రియల ద్వారా రూపం దాల్చుతుంది. మరియ గర్భం ధరించడం ఆశ్చర్యకరంగా జరిగినా, ఆమె ఆ బిడ్డను తొమ్మిదినెలలూ మోయాల్సివచ్చింది. గర్భధారణ, ప్రసవం అనే ఈ ప్రక్రియనంతటినీ, దేవుడు ఒక అద్భుతంగా ఎందుకు చేయలేదు? ఆ శిశువు మొదటిరోజు గర్భంలో పడి, మరుసటి రోజున ప్రసవమైపోతే ఇంకా గొప్ప అద్భుతం అయ్యుండేది కదా? సాధారణంగా, సామాన్య ప్రక్రియ ద్వారా, మరియ బిడ్డను పూర్తికాలం మోయాల్సిన అవసరమేమిటి? ఇక్కడున్న ముఖ్యమైన పాఠం ఏమిటంటే, భూమిమీద దేవుని అసాధారణ కార్యాలు తరచుగా సాధారణమైన, మామూలు ప్రక్రియల ద్వారానే జరుగుతాయి. ఉదాహరణకు, ఒక బలమైన స్థానిక సంఘాన్ని కట్టడానికి దేవుడు నిన్ను పిలిచి వుండవచ్చు. నీద్వారా ఆయన చేయాలనుకున్న పని అదే కావచ్చు. దానికోసం నిన్ను ఆయన అభిషేకించి వరాలు ఇచ్చివుండవచ్చు. అయినప్పటికీ, స్థానిక సంఘాన్ని కట్టడానికి ప్రయాసతో, పనిచేసి, బోధించి, ప్రసంగించి, శ్రద్ధచూపి, ప్రణాళిక చేసి, క్రమంగా నిర్వహించే సాధారణ ప్రక్రియ ద్వారానే నీవు వెళ్ళాల్సివుంటుంది. నీ సామాన్యమైన సాధారణ ప్రయత్నంతోనే దేవుని అసాధారణ కార్యం జరుగుతుంది.

మరొక ఉదాహరణ దైవిక పోషణలోనిది. దేవుని ప్రజలుగా, మన అవసరాలన్నీ దేవుడు తీరుస్తాడని మనం నమ్ముతాం. దేవుడు ఆశ్చర్యరీతిలో మనలను పోషిస్తాడని విశ్వసిస్తాం. అయితే, అనేక సందర్భాలలో దేవుని ఆశ్చర్యకరమైన పోషణ, మన చేతికార్యాల ద్వారానే మన జీవితంలోని వస్తుంది అనే సంగతి గుర్తించడంలో విఫలమౌతాం. మనం పనిచేయాల్సి రావచ్చు, కాని మనం పొందేది మాత్రం ఆశ్చర్యకరమైనదే. ఉదాహరణకు, నీకు ఉద్యోగం ఉండడం అనేది కూడా ఆశ్చర్యమే కావచ్చు! నీ పనిద్వారా నీకు దొరికే పోషణ కూడా ఆశ్చర్యమైనదే!

## మూయబడిన తలుపులు ఎదుర్కొనవలసి రావచ్చు

మరియ ''తన తొలిచూలు కుమారుని కని, పొత్తిగుడ్డలతో చుట్టి, సత్రములో వారికి స్థలము లేనందున ఆయనను పశువుల తొట్టిలో పరుండబెట్టెను'' అని బైబిల్ చెబుతుంది (లూకా 2:7). బెత్లెహేములో ఎన్ని సత్రాలు ఉన్నాయో మనకు తెలీదు. మరియ యోసేపులు, అనేక సత్రాలముందు నిలబడినా, వారికి స్థలము దొరకకపోవడాన్ని మనం ఊహించుకోవచ్చు. లేకపోతే వారు వెళ్ళిన సత్రంలో గదులు లేకపోవడం వలన, ఆ సత్రం యజమాని వారికి పశువుల పాకను చూపించి వుండవచ్చు. తన కుమారుని జన్మకు, ఈ విశ్వానికే దేవుడైనవాడు, ఒక అద్భుతం చేసి, కనీసం ఒక్కగదిని కేటాయించలేకపోయాడా? మరియ మనసులో ముసురుకున్న ఆలోచనలను మీరు ఊహించగలరా? ''దేవుడు మాకోసం ఒక్క గదినన్నా ఉంచుతాడు. ఎందుకంటే నేను మోస్తున్న బిడ్డ దేవుని కుమారుడు కదా. సత్రంలో మాకోసం ఒక గది తప్పకుండా ఉంటుందని అనుకుంటున్నాను'' అని ఆమె అనుకుని వుండవచ్చు. అయినాసరే, దేవుడు ఆ బిడ్డ ఎక్కడ జన్మించాలని కోరాడో ఆ స్థలాన్ని చేరేవరకు, వారు తట్టిన ప్రతి తలుపూ మూసినట్లుగానే అనిపించింది. కాబట్టి, మన జీవితాల్లో కూడా, భూమిమీద దేవుని కార్యానికి మనం జన్మనిచ్చే క్రమంలో, అనేకసార్లు మనం మూసివున్న తలుపులు

ఎదుర్కోవలసిరావచ్చు. అంతే మనం చేస్తున్న పని యథార్థమైంది కాదని అర్థం కాదు. మూసివున్న తలుపులు మనకు చెప్పేది, మిగిలిన తలుపులు తట్టమని, దేవుడు ఏ స్థలంలో కార్యాన్ని జరిగిస్తాడో అక్కడికి చేరేవరకు ముందుకు సాగిపొమ్మని.

నిజంగా పరిశుద్ధాత్మ వలననైన యథార్థమైన దేవుని పనిని తమ ఆత్మలో ధారణ చేసినవారు అనేకులు ఉన్నారు. అయితే వారు ఎక్కడ వుండాలని దేవుడు కోరాడో అక్కడికి చేరేవరకు ప్రసవించలేరు, లేక బిడ్డను కనలేరు. వారు ఎక్కడ ఉండాలని దేవుడు కోరుతున్నాడో అక్కడికి చేరేవరకు, వారికి ''స్థలము లేనందున'' ఒక స్థలం నుండి మరొక స్థలానికి వెళ్ళాల్సిరావచ్చు. దేవుని ఉద్దేశాలు మన ద్వారా జన్మించడానికి ముందు, మనం సరైన స్థలంలో ఉండాలి.

## సంరక్షించబడాలి, పోషించబడాలి

ఒక శిశువుగా, యేసు మిగిలిన శిశువులందరి లాగానే ఎదగాల్సివచ్చింది (లూకా 2:40). యేసు తాను పుట్టినరోజు నుండే, తన పోషణ, అవసరాలు అన్నీ తానే చూచుకోలేదు! మరియ ఆయనను చూచుకుంటూ, పాలిచ్చి పోషిస్తూ, మిగిలిన తల్లులందరి లాగానే ఆయనను సాకాల్సివచ్చింది. నిజానికి యేసు శిశువుగా ఉన్నపుడు, ఆయన ప్రాణాన్ని కాపాడడానికి మరియ యోసేపులు బెత్లెహేమును విడిచి ఐగుప్తుకు పారిపోవాల్సివచ్చింది. ఎందుకంటే రాజైన హేరోదు ఆ శిశువును చంపాలని చూశాడు (మత్తయి 2:12-16). ''ఇతను దేవుని కుమారుడు కదా, తనను తాను పోషించుకోగలడు, సంరక్షించుకోగలడు, కాపాడుకోగలడు'' అని మరియ యోసేపులు ఆయనను విడిచిపెట్టేయలేదు. దేవుని కుమారునికి జన్మనివ్వడమే కాక, ఆయనను పెంచి, పోషించి, సంరక్షించే బాధ్యత కూడా మరియదే. అదేవిధంగా, మనద్వారా దేవుడు పుట్టించిన పనికి మనమే గృహనిర్వాహకులం. మనద్వారా ఆరంభమైన ప్రతి పనిని పోషించి, పెంచి సంరక్షించాల్సిన అవసరం ఉంది. తనకు పుట్టిన బిడ్డకు తల్లి ఆహారం పెట్టి, పోషించి, శ్రద్ధ చూపి, పెంచి, సంరక్షించినట్లే, మనద్వారా దేవుడు పుట్టించిన పనిని మనం శ్రద్ధగా పెంచి, పోషించి, కాపాడవలసి వుంది. దేవుడు మనద్వారా జరిగించిన పనిని నాశనం చేయడానికి అపవాదిని గాని లేక దుష్టాలోచనలతో ఉన్న మనుషులను గాని మనం అనుమతించలేము.

ఈ కింది అధ్యాయాలలో, దేవుని ఉద్దేశాలకు జన్మనిచ్చే ప్రక్రియలో జోక్యం ఉన్న నాలుగు అంశాలను మనం చూద్దాం.

# 3. నీలో దాగిన సంపద

## మనలో ఉన్న సంపద/భద్రపరచబడిన దానినుండే దేవుడు తన ఉద్దేశాలను విడుదల చేస్తాడు

## మనద్వారా ఏమి జన్మించబోతోంది అనేది మనలో ఉన్న సంపద నిర్ణయిస్తుంది

**మత్తయి 12:33-37**
**33 చెట్టు మంచిదని యెంచి దాని పండును మంచిదే అని యెంచుడి, లేదా, చెట్టు చెడ్డదని యెంచి దాని పండును చెడ్డదే అని యెంచుడి. చెట్టు దాని పండు వలన తెలియబడును.**
**34 సర్పసంతానమా, మీరు చెడ్డవారై యుండి ఏలాగు మంచి మాటలు పలుకగలరు? హృదయమందు నిండియుండు దానిని బట్టి నోరు మాటలాడును గదా.**
**35 సజ్జనుడు తన మంచి ధననిధిలో నుండి సద్విషయములను తెచ్చును. దుర్జనుడు తన చెడ్డ ధననిధిలో నుండి దుర్విషయములను తెచ్చును.**
**36 నేను మీతో చెప్పునదేమనగా -మనుష్యులు పలుకు వ్యర్థమైన ప్రతిమాటను గూర్చియు విమర్శ దినమున లెక్క చెప్పవలసి యుండును.**
**37 నీ మాటలను బట్టి నీతిమంతుడవని తీర్పునొందుదువు, నీ మాటలను బట్టియే అపరాధివని తీర్పునొందుదువు.**

మంచివాడు, తన హృదయంలోని మంచి ధననిధినుండి మంచి విషయాలను బయటికి తెస్తాడు. మననుండి ఏమి పుడుతుంది అనేది, మనలో ఉన్న సంపద లేక మనలో నిండినదానిపై ఆధారపడి వుంటుంది. మన హృదయాలలో ఒకవేళ మంచి విషయాలు ఉంటే, మనం మంచి విషయాలను పుట్టించగలం. మన హృదయంలో చెడ్డవిషయాల సంపద ఉంటే, చెడ్డ విషయాలనే మనం పుట్టించగలం. మన ద్వారా ఏమి పుడుతుంది అనేది మనలో దాచబడిన సంపద యొక్క స్వభావం నిర్ణయిస్తుంది.

**మత్తయి 7:15-20**
**15 అబద్ధ ప్రవక్తలను గూర్చి జాగ్రత్తపడుడి. వారు గొఱ్ఱెల చర్మములు వేసికొని మీ యొద్దకు వత్తురు కాని లోపలవారు క్రూరమైన తోడేళ్లు.**
**16 వారి ఫలముల వలన మీరు వారిని తెలిసికొందురు. ముండ్ల పొదలలో ద్రాక్షపండ్లనైనను, పల్లేరుచెట్లను అంజూరపు పండ్లనైనను కోయుదురా?**
**17 ఆలాగుననే ప్రతి మంచి చెట్టు మంచి ఫలములు ఫలించును, పనికిమాలిన చెట్టు కాని ఫలములు ఫలించును.**
**18 మంచి చెట్టు కాని ఫలములు ఫలింపనేరదు, పనికిమాలిన చెట్టు మంచి ఫలములు ఫలింప నేరదు.**
**1ల మంచి ఫలములు ఫలింపని ప్రతిచెట్టు నరకబడి అగ్నిలో వేయబడును.**
**20 కాబట్టి మీరు వారి ఫలముల వలన వారిని తెలిసికొందురు.**

ఇక్కడ యేసు పరిసయ్యులతో మాట్లాడుతున్నాడు. తమకు ''మంచి ఫలములు'' దొరికితే, చెట్టు తప్పనిసరిగా మంచిదౌతుందని పరిసయ్యులు అనుకుంటున్నారు. కాని నిజానికి దానికి వ్యతిరేకమైనది సరియైనది అని యేసు ఎత్తిచూపాడు. చెట్టు మంచిదైతేనే దాని ఫలములు మంచివౌతాయి. చెట్టు స్వభావం దాని ఫలములను నిర్ణయిస్తుంది. మనలో ఉన్న సంపదయే మనం ఫలించే ఫలాలను నిర్ణయిస్తుంది. మన జీవితాలలో మనం

దేనిని పుట్టిస్తామో అదే నిర్ణయిస్తుంది. మనలో ఏముందో అనేది మనద్వారా ఏమి వస్తుందో అనేదాన్ని నిర్ణయిస్తుంది. కాబట్టి అలాగే మనలో ఉన్న సంపదను బట్టి దేవుడు తన కార్యాలను విడుదల చేస్తాడు. కాబట్టి మనలో ఇంతవరకు ఏమి నింపుకున్నాం, ఏమి నింపుకుంటాం అనేది చాలా ప్రాముఖ్యం.

# ఈ సంపద మనలోకి ఎలా వస్తుంది?

## దేవుడు మన జీవితాలలో సంపదను ఇస్తాడు

**యోహాను 3:27**
**అందుకు యోహాను ఇట్లనెను, తనకు పరలోకము నుండి అనుగ్రహింపబడితేనే గాని యెవడును ఏమియు పొందనేరడు.**

దేవుడు మన జీవితాలలో సంపదను ఇవ్వగలడు. మనలో ఉన్న ఈ సంపద లేక మంచి ధననిధిని దేవుడు తానే ఉంచాడు. మనకున్న సమస్తానికి ఆధారం దేవుడే. దేవుడు కోరుకుంటే, ఆయన మన జీవితాలలో వరములు, అభిషేకం, ఇంకా మనలో ప్రస్తుతంలేని ఇతర సామర్థ్యాలను పెట్టగలడు.

## ఇతరులు మన జీవితాలలో సంపదను పెట్టగలరు

**సామెతలు 27:17**
**ఇనుము చేత ఇనుము పదునగును. అట్లు ఒకడు తన చెలికానికి వివేకము పుట్టించును.**

మనం ఎవరితో సహవాసం చేస్తున్నామో వారు అయితే మంచి విషయాలను లేక చెడ్డవిషయాలను మనలో సంపదగా పెడతారు. మోషే, యెహోషువల మధ్య అనుబంధాన్ని దేవుడు ఏర్పాటుచేశాడని ద్వితీయోపదేశకాండంలో మనం చదువుతాం (ద్వితీ 1:38). యెహోషువను నాయకుడుగా స్థిరపరచమని దేవుడు మోషేకు చెప్పాడు (సంఖ్యా 27:18-23). మోషే అభిషేకం యెహోషువ మీదకు వచ్చింది. మోషే తన చేతులనుంచడం బట్టి జ్ఞానాత్మ యెహోషువలోకి వచ్చింది (ద్వితీ 34:9). ఒక సంపద ఒకనినుండి మరొకనిలోనికి వెళ్ళింది. ఇతరులనుండి మంచి నిధులు మన జీవితాలలోనికి వచ్చే అవకాశం ఉంది. కాబట్టి మనం ఎవరితో సమయం గడుపుతామో వారిని ఉద్దేశపూర్వకంగా ఎంచుకొని, వారు మన జీవితాలలో మంచి విషయాలు నింపేటట్లు అనుమతించాలి.

## మన జీవితంలో మనం సంపదను నింపుకోవచ్చు

**సామెతలు 4:23**
**నీ హృదయములోనుండి జీవధారలు బయలుదేరును. కాబట్టి అన్నిటికంటె ముఖ్యముగా నీ హృదయమును భద్రముగా కాపాడుకొనుము.**

**దేవుని ఉద్దేశాలకు జన్మనివ్వడం**

మన జీవితాలలో మనం ఏ సంపద నింపుకుంటున్నామో మనం నిర్ణయించుకోవచ్చు. దేవుని వాక్యం చదవడం, కొందరు వ్యక్తులతో సమయం గడపడం, కొన్నింటిలో తర్ఫీదు పొందడం వంటివాటి ద్వారా మనం కావాలని మనలో సంపదను నింపుకోవచ్చు. మనలో మంచి నిధి వచ్చిన తర్వాత, మనద్వారా మంచి విషయాలు పుట్టే ప్రదేశంలో మనల్ని మనం ఉంచుకుంటున్నాము.

మనద్వారా దేవుడు చేయాలనుకున్న కార్యాన్ని మనం అర్థం చేసుకోవడం మొదలుపెడితే, వాటినే మన జీవితంలో నింపుకొనినప్పుడు, అది దేవుని కార్యాన్ని పుట్టించడానికి సహాయం చేస్తుంది. మన జీవితంలో, మనకు అవసరమైన నిధులను మనకు ఇవ్వమని దేవుని అడగడం ద్వారా, లేక అవి మన జీవితాలలో ఇచ్చేవారితో సమయం గడపడం ద్వారా, లేక అవసరమైన తర్ఫీదు పొందడం అనే విధానాలలో దీన్ని మనం చేయవచ్చు. ఎప్పుడైతే ఆ సంపద మనలో ఉంటుందో, అప్పుడే అది బయటికి వస్తుంది. మనలో దాచబడనిదాన్ని మనం బయటకు తీసుకురాలేము. ఉదాహరణకు, మీరొక కొత్త సంఘాన్ని స్థాపించి, పాస్టరుగా ఉంటే, దేవుడు ఆ సంఘం వర్ధిల్లాలని, సంఖ్యలో పెరగాలని, బలమైనదిగా కావాలని, తాను కావాలనుకున్న సంఘంగా ఉండాలని ఆశిస్తాడు. సంఘాన్ని నడిపించి, సరైన నిర్ణయాలు తీసుకుని, మంచి సంఘసంస్థగా, కార్యనిర్వహణలో మంచిగా మరింత ఎక్కువగా తీసుకు వెళ్ళడానికి, మీలో దేవుని వాక్య నిధి, దేవుని అభిషేక నిధి మరింత జ్ఞానం అవసరం కావచ్చు, కాబట్టి నీవు దేవుని వాక్యాన్ని అధ్యయనం చేయాలి, అభిషేకంలో ఎదగాలి, సంఘ నిర్వహణ నైపుణ్యాల గురించి నేర్చుకోవాలి, వీటన్నిటినీ నీలో దాచుకోవాలి. అప్పుడు సంఘానికి సంబంధించిన విషయాలు నీలో పుట్టడం సాధ్యమౌతుంది.

# 4. ప్రార్థన ద్వారా జన్మనివ్వడం

మన జీవితాలలో దేవుని ఉద్దేశాలకు మనం ప్రార్థన ద్వారా జన్మనిస్తాం. దేవుని సంగతులను భూమిపై ఉనికిలోని తెచ్చే ప్రసవవేదన ప్రార్థన.

## ప్రార్థనలో దేవుని ఉద్దేశాలను గూర్చిన అవగాహన నీవు పొందుతావు

**1కొరింథీ 2:9-10**
**9 ఇందును గూర్చి దేవుడు తన్ను ప్రేమించు వారికొరకు ఏవి సిద్ధపరచెనో అవి కంటికి కనబడలేదు, చెవికి వినబడలేదు, మనుష్య హృదయమునకు గోచరము కాలేదు అని వ్రాయబడి యున్నది.**
**10 మనకైతే దేవుడు వాటిని తన ఆత్మవలన బయలుపరచి యున్నాడు. ఆ ఆత్మ అన్నిటిని, దేవుని మర్మములను కూడ పరిశోధించుచున్నాడు.**

**1 కొరింథీ 14:2**
**ఎందుకనగా భాషతో మాటలాడువాడు మనుష్యులతో కాదు దేవునితో మాటలాడుచున్నాడు. మనుష్యుడెవడును గ్రహింపడు గాని వాడు ఆత్మవలన మర్మములను పలుకుచున్నాడు.**

మానవజాతి కొరకైన సామాన్యమైన దేవుని ప్రణాళికలు, ఉద్దేశాలకు అనుబంధంగా, వ్యక్తిగతంగా మనలో ప్రతివారికి దేవుడు ప్రణాళిక చేసి సిద్ధపరచిన నిర్దిష్టమైన విషయాలు ఉంటాయి. ''వాటియందు మనము నడుచుకొనవలెనని దేవుడు ముందుగా సిద్ధపరచిన సత్క్రియలు చేయుటకై, మనకు క్రీస్తు యేసునందు సృష్టింపబడిన వారమై ఆయన చేసిన పనియై యున్నాము'' (ఎఫెసీ 2:10). మనలో చాలమందికి, మన జీవితాల కొరకైన దేవుని ఉద్దేశాలు చాలా స్పష్టంగా కనబడకుండా, ''మర్మము''గా అనిపించవచ్చు. కాని దేవుని ఆత్మకు దేవుని మనస్సు తెలుసు. దేవుని గూఢమైన సంగతులన్నీ పరిశుద్ధాత్మకు తెలుసు. ఆయనకు దేవుని ప్రణాళికలు, ఉద్దేశాలు పూర్తిగా తెలుసు. ఎందుకంటే ఆయన తానే దేవుడు! దేవుని ప్రణాళికలు, ఉద్దేశాలు పరిశుద్ధాత్మ మనకు బయల్పరుస్తాడు. ఇది తరచూ ప్రార్థనలో జరుగుతుంది.

## మీరు ఆత్మలో ప్రార్థించినపుడు, దేవుని ఉద్దేశాలను ఉనికిలోనికి తీసుకురావడానికి ప్రార్థిస్తున్నారు

భాషలతో ప్రార్థించడం (లేక ఆత్మలో ప్రార్థించడం) లోని శక్తివంతమైన లాభం ఏమిటంటే, మనం ''మర్మము''లను పలుకుచున్నాము. మనం ఆత్మలో ప్రార్థించినపుడు, నిజానికి మనం మన జీవితాల కోసమైన దేవుని ప్రణాళికలను, ఉద్దేశాలను నెరవేర్చడం కోసం ప్రార్థిస్తున్నట్లు. అవి ఆ సమయానికి మనకు మర్మంగాను లేక దాచబడినదిగాను ఉండవచ్చు.

ప్రార్థనలో, మనద్వారా దేవుడు పుట్టించాలనుకుంటున్న విషయాలను దేవుడు మనకు బయల్పరుస్తాడు. మనం ప్రార్థిస్తున్నపుడు, మనం వాటిని గర్భం ధరిస్తాం, దేవుని ఉద్దేశాలు మన ఆత్మలో గర్భం దాల్చుతాయి. మనం ఆత్మలో ప్రార్థించడం కొనసాగిస్తూండగా, ఆత్మీయలోకంలో మనం దేవుని ఉద్దేశాలకు ఒక రూపాన్ని ఇస్తున్నాం. పుట్టుక లేక ప్రసవం ఇంకా జరుగకపోవచ్చు. కాని గర్భం ధరించిన సమయం మొదలు ప్రసవం అయ్యేవరకు, లోపలి ఎదుగుదల, కనపించని లోకంలో ఎదుగుదల అనే అభివృద్ధి చెందే కాలం లేక గర్భస్థశిశువు ఎదుగుదల జరుగుతుంది. మనం ఆత్మలో ప్రార్థించినపుడు ఇలా జరుగుతుంది. కనిపించే విధంగా ఏమార్పు మనం చూడకపోవచ్చు, కాని ఆత్మీయలోకంలో, దేవుని ఉద్దేశాలు ఒక రూపుదిద్దుకుంటూ, అవి భూమిమీద విడుదలయ్యే సమయానికి ఒక రూపాన్ని సంతరించుకుంటాయి. కాబట్టి మనకు ఒక ఆలోచనగాని లేక దర్శనం గాని వచ్చినపుడు, దేవుడు మనకు కొన్ని విషయాలు బయల్పరచినపుడు, మనద్వారా దేవుడు బయల్పరచాలని ఆశించినపుడు, వాటికోసం మనం ప్రార్థనలో గడపాల్సిన అవసరం ఉంది. సరియైన సమయంలో, కాలం పరిపూర్ణమైనపుడు, భూమిమీద ఆయన ఉద్దేశాలు పుడతాయి.

## ప్రార్థన నీ చిత్తాన్ని దేవుని చిత్తంతో కలుపుతుంది

**హెబ్రీ 5:7-9**
**7 శరీరధారియై యున్న దినములలో మహా రోదనముతోను కన్నీళ్లతోను, తన్ను మరణము నుండి రక్షింప గలవానికి ప్రార్థనలను యాచనలను సమర్పించి, భయభక్తులు కలిగి యున్నందున ఆయన అంగీకరింపబడెను.**
**8 ఆయన, కుమారుడై యుండియు తాను పొందిన శ్రమవలన విధేయతను నేర్చుకొనెను.**
**9-10 మరియు ఆయన సంపూర్ణసిద్ధి పొందినవాడై, మెల్కీసెదెకు యొక్క క్రమములో చేరిన ప్రధాన యాజకుడని దేవునిచేత పిలువబడి, తనకు విధేయులైన వారికందరికిని నిత్య రక్షణకు కారకుడాయెను.**

**మత్తయి 26:38-39,42-43**
**38 అప్పుడు యేసు -మరణమగునంతగా నా ప్రాణము బహు దుఃఖములో మునిగియున్నది. మీరు ఇక్కడ నిలిచి, నాతో కూడ మెలకువగా నుండుడని వారితో చెప్పి**
**39 కొంతదూరము వెళ్లి, సాగిలపడి -నా తండ్రీ, సాధ్యమైతే ఈ గిన్నె నాయొద్దనుండి తొలగిపోనిమ్ము, అయినను నా యిష్ట ప్రకారము కాదు నీ చిత్త ప్రకారమే కానిమ్మని ప్రార్థించెను.**
**42 మరల రెండవమారు వెళ్లి -నా తండ్రీ, నేను దీనిని త్రాగితేనే గాని యిది నాయొద్దనుండి తొలగిపోవుట సాధ్యము కానియెడల, నీ చిత్తమే సిద్ధించు గాక అని ప్రార్థించి**
**43 తిరిగి వచ్చి, వారు మరల నిద్రించుట చూచెను. ఏలయనగా వారి కన్నులు భారముగా ఉండెను.**

దేవుని కుమారుడు విధేయత నేర్చుకోవడం అనే సత్యాన్ని అర్థం చేసుకోవడం మన జ్ఞానానికి చాలా కష్టం. కాని పైనున్న వచనాలు కుమారునికి తండ్రిపట్ల ''దైవిక భయము'' లేక ''దైవిక భక్తి'' ఉందని తెలియ జేస్తున్నాయి. గెత్సెమనె తోటలో, తాను పొందబోతున్న బలియర్పణను యేసు ముఖాముఖిగా ఎదుర్కొన్నప్పుడు, తండ్రి చిత్తానికి ''అవును'' అని చెప్పగలిగే స్థాయికి ఆయన రావడానికి, మహా రోదనముతోను, కన్నీళ్ళతోను యాచనలు ప్రార్థనలు చేశాడు. ఆ తీవ్రమైన ప్రార్థనా సమయం ద్వారా మరణమవ్వడానికి విధేయత చూపునంతగా ఆయన చిత్తం, దేవుని చిత్తంతో పరిపూర్ణంగా సమం చేయబడిరది. అలాగే మన జీవితాలలో కూడా, చాలా తరచుగా, మన చిత్తం ఆయన చిత్తాన్ని చేయడానికి సంపూర్ణంగా లోబడని సమయానికి చేరుకోవచ్చు. కాని తండ్రి సన్నిధిలో మనం ప్రార్థనలో గడిపినపుడు, ఆయన చిత్తంతో మనం చిత్తం సంపూర్ణంగా ఏకం చేసే

సమయానికి మనం తరచూ చేరుతాం. ప్రార్థన ముగించే సమయానికి, ‘‘ప్రభువా, నీ చిత్తమే సిద్ధించుగాక!’’ అనే స్థాయికి చేరతాం.

కాబట్టి, ప్రార్థన, సహజ లోకంలోనికి విడుదల కాకముందు, కనిపించని లోకంలో పుట్టి, ఎదిగి, దేవుని ఉద్దేశాలు ఒక స్వరూపంలోనికి మారడానికి సహాయపడడం మాత్రమే కాక, మన చిత్తాన్ని తండ్రి చిత్తానికి అనుగుణంగా మార్చడంలో కూడా సహాయపడి, ఆయన ఉద్దేశాలను ఈ భూమిపై నెరవేర్చడానికి సిద్ధమయ్యేలా చేస్తుంది.

# 5. పలుకబడిన మాట

చాలా తరచుగా మనం మాట్లాడే మాటలు, భూమిమీద దేవుని ఉద్దేశాన్ని, చిత్తాన్ని నెరవేర్చడానికి సాధనాలుగా ఉంటాయి. మన మాటలు కేవలం మన ప్రస్తుతాన్నే కాక మన భవిష్యత్తును కూడా ప్రభావితం చేసి రూపుదిద్దుతాయి.

## దేవుని ఉద్దేశాలతో మీ జీవితాన్ని మండించే మాటలు పలకండి

**యాకోబు 3:6**
**నాలుక అగ్నియే, నాలుక మన అవయవములలో ఉంచబడిన పాపప్రపంచమై సర్వ శరీరమునకు మాలిన్యము కలుగజేయుచు, ప్రకృతి చక్రమునకు చిచ్చుపెట్టును, అది నరకము చేత చిచ్చు పెట్టబడును.**

నాలుకను ''అగ్ని'' అన్నారు. అంటే నాలుకకు గొప్ప ప్రభావం ఉంది. ఈ వచనం చెడు మాట్లాడే నాలుక అనే భావంతో, నాలుకకున్న ''చెడ్డ'' ప్రభావాన్నిగూర్చి ప్రత్యేకంగా చెబుతుంది.

ఒక చెడ్డ నాలుక పాప ''ప్రపంచం'' ఎలా అవుతుందో, ఒక మంచి నాలుక దీవెన ''ప్రపంచం'' కాగలదు (యాకోబు 3:6). ఒక చెడ్డ నాలుక శరీరమంతటినీ అపవిత్రం చేస్తుంది, అలాగే ఒక మంచి నాలుక శరీరమంతటినీ దీవిస్తుంది. ముఖ్యమైన సందేశం ఏమిటంటే, మన నాలుక, మన సర్వమును ప్రభావితం చేస్తుంది! మన నాలుక మన ఉనికిని ప్రభావితం చేస్తుంది. మన జీవితం అంతా నాలుకవల్ల ''నిప్పంటుకుంటుంది''. అది మనం మాట్లాడే మాటలవల్ల ప్రభావితమౌతుంది.

ఒక చెడ్డ నాలుక నరకం చేత మండించబడుతుంది లేక నరకంచేత ప్రభావితమౌతుంది. కాని దీవెన, అభిషేకాల ''ప్రపంచ''మైన నాలుక, దేవునిచేత, ఆయన వాక్యంచేత, ఆయన ఆత్మచేత ''మండిరచ'' బడుతుంది. ఈ నాలుక శరీరమంతటినీ దీవిస్తుంది. ఈ నాలుక దేవుడు మనకోసం దాచిన దీవెనలతో మన జీవితాలను వెలిగిస్తుంది. ఇది దేవుని ఉద్దేశాలను ఈ భూమిపై విడుదల చేసే నాలుక.

నాలుక అయితే పాప ప్రపంచం అన్నా అవుతుంది లేక దీవెన ప్రపంచంగానన్నా ఉంటుంది. మనం మాట్లాడే మాటల ద్వారా మనం దేవుని ఉద్దేశాలకు జన్మనిస్తున్నాం. దేవుని ప్రణాళికలు ఉద్దేశాలతో కూడిన మన ఉనికిని ''మండింప'' జేసే మాటలను మనం పలకాలి. దేవుని సంగతులను ఉనికిలోనికి రప్పించే మాటలు మనం మాట్లాడాలి.

# దేవుని మాటలు పలుకుతూ మీ లోకానికి రూపాన్నివ్వండి

**హెబ్రీ 11:3**
**అందును బట్టి దృశ్యమైనది కనబడెడు పదార్థముల చేత నిర్మింపబడ లేదనియు విశ్వాసము చేత గ్రహించుకొను చున్నాము.**

భౌతికమైనది/ప్రాకృతికమైనది ఆధ్యాత్మికమైన దానినుండి వచ్చింది. దృశ్యమైనది అదృశ్యమైనదానినుండి వచ్చింది. ప్రాకృతికమైన దానిని పుట్టించడానికి వాడిన అదృశ్యమైన లేక ఆత్మీయమైన పదార్థం `దేవుడు పలికిన మాట. కాబట్టి, సహజ లోకంలోని వస్తువులకు స్వరూపమిచ్చేది, తీర్చిదిద్దేది, రూపాన్నిచ్చేది, జన్మనిచ్చేది, సృష్టించేది, ఉనికిలోనికి తెచ్చేది దేవుని వాక్యమే. తన వాక్కును మన జీవితాలలోకి పలికి, మన జీవితాలను మనం కోరుకునే విధంగా నిర్ణయించే సామర్థ్యాన్ని, అధికారాన్ని దేవుడు మనకిచ్చాడు.

దేవుని ఉద్దేశాలు, ప్రణాళికలు, దర్శనాలను మీ జీవితంలో జరిగేలా వాటిని పలకండి.

# 6. శ్రద్ధగల పని

**సామెతలు 10:4**
**బద్ధకముగా పనిచేయువాడు దరిద్రుడగును. శ్రద్ధగలవాడు ఐశ్వర్య వంతుడగును.**

**సామెతలు 13:4**
**సోమరి ఆశపడును గాని వాని ప్రాణమున కేమియు దొరకదు. శ్రద్ధగల వానికి ప్రాణము పుష్టిగా నుండును.**

**1 కొరింథీ 15:10**
**అయినను నేనేమై యున్నానో అది దేవుని కృపవలననే అయియున్నాను. మరియు నాకు అనుగ్రహింపబడిన ఆయన కృప నిష్ఫలము కాలేదు గాని, వారందరికంటె నేనెక్కువగా ప్రయాసపడితిని. ప్రయాసపడినది నేను కాను, నాకు తోడైయున్న దేవుని కృపయే.**

తమ కలలతో, తమ రక్తాన్ని, చెమటను, కన్నీటిని కలపడానికి ఇష్టపడనివారి కలలు నిజం కావు! అవి కల్లలుగానే ఉండిపోతాయి! దేవుని ఉద్దేశాలను పుట్టించడానికి మనవంతుగా శ్రద్ధగా పనిచేయాలి.

''కన్నీటితో విత్తువారు ఆనందగానముతో పంటకోసెదరు'' (కీర్తన 126:5). మనం ''కన్నీటితో విత్తడానికి'' ఇష్టపడకపోతే, ''సంతోషంతో పంటకోయలేము''. మనకు దేవుడిచ్చిన దర్శనం లేక కల ఉంది, కాని అది జరగడానికి మనం ఎక్కాల్సిన కొండ, మనం పడాల్సిన శ్రమ, అంకితభావంతో కూడిన ప్రయత్నం అవసరం. మనం ఒక్కొక్క ఇటుక పేర్చుతుంటే, హఠాత్తుగా వ్యతిరేకత అనే గాలి వీచి కొన్ని ఇటుకలను కూలద్రోయవచ్చు. కాని మనం వాటిని తీసుకుని మరలా కట్టడం మొదలుపెట్టి, ముందుకు సాగిపోతూ ఉండాలి. దేవుని ఉద్దేశాలను పుట్టించడానికి శ్రద్ధతో కూడిన పని అవసరం.

దేవుడు మనలను కేవలం కలలు కనేవారిగా కాక, ఆయన రాజ్యం కోసం పనిచేసేవారుగా ఉండడానికి పిలిచాడు. మనం పరిచర్య పనినిగూర్చి కలలు కనడానికి మాత్రమే కాక, పరిచర్య పని చేయడానికి పిలువబడ్డాం. కష్టాలను, సవాళ్ళను అధిగమిస్తూ పనిచేయండి, అప్పుడు కల నిజమౌతుంది.

మనలో ప్రతి ఒక్కరి ద్వారా పుట్టించాలని దేవుడు కోరుకుంటున్న అనేక ఉద్దేశాలున్నాయని నేను నమ్ముతున్నాను. ''ప్రభువా, నేను చాలా పెద్ద కలలు కన్నాను, కాని ఏమీ చేయలేకపోయాను'' అంటూ పరలోకానికి వెళ్ళవద్దు. దేవుడు మన ద్వారా ఈ భూమిమీద పుట్టించాలని కోరిన ప్రతిదాన్ని పుట్టించామని ఎరిగినవారమై, మనం పరలోకానికి వెళ్ళాల్సి వుంది.

# ఆల్ పీపుల్స్ చర్చ్‌తో భాగస్వాములు కండి

ఆల్ పీపుల్స్ చర్చ్ ఒక స్థానిక సంఘంగా తన పరిధిని మించి ఇండియా అంతటా, ముఖ్యంగా ఉత్తర ఇండియా వరకు తన పరిచర్యను జరిగిస్తున్నది. మా ప్రత్యేక దృష్టి (ఎ) నాయకులను బలోపేతం చేయడం, (బి) సంఘాల్లోని యువతను పరిచర్యకు సిద్ధపరచడం, (సి) క్రీస్తు శరీరమైన సంఘాన్ని వృద్ధిపరచడం. యౌవనస్తుల కోసం అనేక శిక్షణా సెమినార్లు, క్రైస్తవ నాయకుల కాన్ఫరెన్సులు సంవత్సరం అంతటా జరిగిస్తుంటాము. అవే కాక, విశ్వాసులను వాక్యంలో, ఆత్మలో బలోపేతం చేయాలనే లక్ష్యంతో వేల సంఖ్యలో మా ప్రచురణలు ఇంగ్లీషులో, ఇతర భారతీయ ప్రాంతీయ భాషల్లో ఉచితంగా పంపిణీ చేస్తున్నాము.

ఒకేసారి లేక ప్రతి నెలా క్రమంగా కొంత కానుక పంపించడం ద్వారా మాతో ఆర్థికంగా భాగస్వాములు కావలసిందిగా మిమ్మల్ని ఆహ్వానిస్తున్నాము. మన దేశంలో జరుగుతున్న ఈ గొప్ప పరిచర్యకు సహాయంగా మీరు పంపే కానుక ఎంత అయినా కృతజ్ఞతతో స్వీకరించ బడుతుంది.

మీరు మీ కానుకని చెక్కు ద్వారా లేక బ్యాంక్ డ్రాఫ్ట్ ద్వారా, ''ఆల్ పీపుల్స్ చర్చ్, బెంగళూరు'' పేరున మా ఆఫీసు అడ్రసుకు పంపించవచ్చు. లేక నేరుగా బ్యాంక్ ట్రాన్స్‌ఫర్ ద్వారా మా బ్యాంక్ ఎక్కౌంట్‌లో జమ చేయవచ్చు.

గమనిక: ఇండియాలోని బ్యాంక్ ఎక్కౌంట్‌ల ద్వారా పంపే కానుకలను మాత్రమే ఆల్ పీపుల్స్ చర్చ్ స్వీకరించగలదు. మీరు మీ కానుక పంపేటప్పుడు మీకిష్టమైతే ఎపిసి పరిచర్యలో ఏ విభాగంలో దానిని వాడాలని మీరు కోరుతున్నారో దానిని మాకు తెలియజేయవచ్చు. ఇతర వివరాల కోసం దయచేసి మా వెబ్‌సైట్ ***apcwo.org/give*** లో చూడవచ్చు.

మీకు వీలైనప్పుడల్లా మాకోసం, మా పరిచర్య కోసం ప్రార్థించడం మరచిపోవద్దు.

మీకు మా కృతజ్ఞతలు, దేవుడు మిమ్మల్ని దీవించును గాక !

# FREE PUBLICATIONS

A Church in Revival*
A Real Place Called Heaven
A Time for Every Purpose
Ancient Landmarks*
Baptism in the Holy Spirit
Being Spiritually Minded and Earthly Wise
Biblical Attitude Towards Work
Breaking Personal and Generational Bondages
Change*
Code of Honor
Divine Favor*
Divine Order in the Citywide Church
Don't Compromise Your Calling*
Don't Lose Hope
Equipping the Saints
Foundations (Track 1)
Fulfilling God's Purpose for Your Life
Gifts of the Holy Spirit
Giving Birth to the Purposes of God*
God Is a Good God
God's Word—The Miracle Seed
How to Help Your Pastor
Integrity
Kingdom Builders
Laying the Axe to the Root
Living Life Without Strife*
Marriage and Family
Ministering Healing and Deliverance
Offenses—Don't Take Them
Open Heavens*
Our Redemption
Receiving God's Guidance
Revivals, Visitations and Moves of God
Shhh! No Gossip!
Speak Your Faith *
The Conquest of the Mind
The Father's Love
The House of God
The Kingdom of God
The Mighty Name of Jesus *
The Night Seasons of Life
The Power of Commitment*
The Presence of God
The Redemptive Heart of God
The Refiner's Fire
The Spirit of Wisdom, Revelation and Power*
The Wonderful Benefits of speaking in Tongues
Timeless Principles for the Workplace
Understanding the Prophetic
Water Baptism
We Are Different*
Who We Are in Christ
Women in the Workplace
Work Its Original Design

PDF versions of all the above books are available for free download from our church website at **apcwo.org/books**. Many of these books are also available in other languages. To request your free copy of these books, please send an email to **bookrequest@apcwo.org**

*Available only as PDF

Also visit our church website for free Audio and Video sermons, Sermon notes (**apcwo.org/sermons**), and many other resources you can use.

# ఆల్ పీపుల్స్ చర్చ్ గురించి

ఆల్ పీపుల్స్ చర్చ్ (ఎపిసి)లో బెంగళూరు నగరంలో మేము ఉప్పుగా, వెలుగుగా ఉంటూ, ఇండియా దేశానికీ, ఇతర ప్రపంచ దేశాలకూ ఒక స్వరంగా పనిచేయాలని మా దర్శనం.

ఎపిసి లో సంపూర్ణమైన, రాజీపడని దేవుని వాక్యాన్ని పరిశుద్ధాత్మ అభిషేకం, నడిపింపు ద్వారా అందించాలన్నది మా దృఢమైన తీర్మానం. మధురమైన సంగీతం, సృజనాత్మకమైన బోధన, అత్యంత నైపుణ్యంతో కూడిన వాదనలు, సమకాలీన పరిచర్య విధానాలు, అత్యాధునిక సాంకేతిక నైపుణ్యం, ఇవేవీ దైవాభిషేకంతో, పరిశుద్ధాత్మ సూచనలతో, ఆశ్చర్యకార్యాలతో, సూచకక్రియలతో, పరిశుద్ధాత్మ వరాల కుమ్మరింపుతో (1కొరింథీ 2.4,5, హెబ్రీ 2.3,4) కూడిన వాక్య ప్రకటనకు ప్రత్యామ్నాయాలు కానేరవని మేము నమ్ముతున్నాము. మా ప్రధానాంశం యేసు ! మా వస్తువు దేవుని వాక్యం ! మా విధానం పరిశుద్ధాత్మ శక్తి ! మా భారం ప్రజలు ! మా గమ్యం క్రీస్తులోకి పరిపక్వత !

మా ప్రధాన కార్యాలయం బెంగళూరులో ఉంది. ఇండియాలోని ఇతర ప్రాంతాల్లో మా కార్యాలయాలు ఉన్నాయి. ఆల్ పీపుల్స్ చర్చ్బ్రాంచిలు ఎక్కడెక్కడ ఉన్నాయి అనే సమాచారం కోసం మా వెబ్సైట్ **www.apcwo.org/locations** . చూడండి, లేక **contact@apcwo.org**. కి ఒక ఇమెయిల్ పంపండి.

# నిన్ను ప్రేమిస్తున్న దేవుడు నీకు తెలుసా?

సుమారు 2000 సంవత్సరాలకు ముందు, దేవుడు ఈ లోకంలోకి ఒక మనిషిగా వచ్చాడు. ఆయన పేరు యేసు. ఆయన పరిపూర్ణంగా పాపరహిత జీవితాన్ని జీవించాడు. యేసు శరీరధారియైన దేవుడు కాబట్టి, ఆయన చెప్పినవన్నీ, చేసినవన్నీ మనకు దేవుణ్ణి బయలుపరిచాయి. ఆయన మాట్లాడిన మాటలు సాక్షాత్తు దేవునివే. ఆయన చేసిన పనులన్నీ దేవుని కార్యాలే. యేసు భూమిమీద అనేక అద్భుతాలు చేశాడు. ఆయన రోగులను, శ్రమలో ఉన్నవారిని బాగుచేశాడు. ఆయన గుడ్డివారి కన్నులు తెరిచాడు, చెవిటివారికి వినికిడినిచ్చాడు, కుంటివారిని నడిపించాడు, ప్రతి విధమైన వ్యాధిని, రోగాన్ని స్వస్థపరచాడు. కొద్ది రొట్టెలను అత్యధికంగా చేసి ఆకలితో ఉన్నవారిని అద్భుతంగా పోషించాడు, తుపానులను అణచాడు, ఇంకా అనేక అద్భుతకార్యాలు చేశాడు.

**ఈ కార్యాలన్నీ దేవుడు మంచి దేవుడనీ, ప్రజలు బాగుండాలని, సంపూర్ణులుగా, ఆరోగ్యంగా, సంతోషంగా ఉండాలని కోరేవాడనీ బయల్పరుస్తున్నాయి. దేవుడు ప్రజల అవసరాలు తీర్చాలని కోరుతున్నాడు.**

కాబట్టి దేవుడు మానవునిగా మారి మన లోకంలోకి రావాలని ఎందుకు నిర్ణయించుకుంటాడు? యేసు ఎందుకు వచ్చాడు?

మనందరమూ పాపం చేసి, మనల్ని సృజించిన దేవుని యెదుట అంగీకృతం కాని పనులు చేశాము. పాపానికి పర్యవసానాలుంటాయి. పాపం దేవునికి మనకు మధ్య దాటలేని గొప్ప గోడలాగా ఉంది. పాపం దేవుని నుండి మనలను వేరుచేస్తుంది. మనలను సృష్టించిన వానిని ఎరుగకుండా, ఆయనతో అర్థవంతమైన అనుబంధంలో ఉండకుండా అడ్డుకుంటుంది పాపం. కాబట్టి మనలో అనేకులు ఈ ఖాళీని అనేకమైన వాటితో నింపుకోవడానికి ప్రయత్నిస్తుంటాం.

మన పాపానికి మరొక ఫలితం, దేవుని నుండి శాశ్వతంగా వేరుకావడం. దేవుని న్యాయస్థానంలో పాపానికి శిక్ష మరణం. మరణం అంటే దేవునితో నిత్యమూ వేరై నరకానికి వెళ్ళడం.

కాని శుభవార్త ఏమిటంటే, మనం పాపం నుండి విడిపించబడి దేవుని దగ్గరకు వెళ్ళగలం. ''పాపము వలన వచ్చు జీతము మరణము, అయితే దేవుని కృపావరము మన ప్రభువైన క్రీస్తు యేసు నందు నిత్యజీవము'' అని బైబిల్ చెబుతుంది (రోమా 6:23). తాను సిలువ మీద మరణించినప్పుడు, సర్వలోక పాపముల కోసం యేసు వెల చెల్లించాడు. మూడురోజుల తర్వాత ఆయన తిరిగి లేచినప్పుడు, తనను తాను సజీవునిగా అనేకులకు కనపరచుకొని, తిరిగి పరలోకానికి వెళ్ళాడు.

దేవుడు ప్రేమ, దయగల దేవుడు. ఏ ఒక్కరూ నరకంలో నశించిపోవడానికి ఆయన ఇష్టపడడు. అందుకే ఆయన వచ్చాడు. మానవ జాతికంతటికీ పాపం నుండి, దాని

నిత్యశిక్ష నుండి విడుదల కోసం మార్గాన్ని ఏర్పరచడానికి. ఆయన పాపులను రక్షించడానికి వచ్చాడు- నీవంటి, నావంటి వారిని పాపము నుండి, నిత్యమరణం నుండి విడిపించడానికి.

ఈ ఉచితమైన పాప క్షమాపణ పొందడానికి, మనం ఒక్క పనిచేస్తే చాలని బైబిల్ చెబుతుంది- ప్రభువైన యేసు క్రీస్తు సిలువపై చేసిన కార్యాన్ని స్వీకరించి, పూర్ణహృదయంతో ఆయనయందు విశ్వాసముంచడం.

**''ఆయన యందు విశ్వాసముంచు వాడెవడో వాడు ఆయన నామము మూలముగా పాపక్షమాపణ పొందును'' (అపొ.కా. 10:43).**

**''యేసు ప్రభువని నీ నోటితో ఒప్పుకొని, దేవుడు మృతులలో నుండి ఆయనను లేపెనని నీ హృదయమందు విశ్వసించిన యెడల, నీవు రక్షింపబడుదువు'' (రోమా 10:9).**

నీవు కూడా ప్రభువైన యేసు క్రీస్తునందు విశ్వాసముంచితే, నీ పాపములకు క్షమాపణ, శుద్ధి పొందవచ్చు.

ప్రభువైన యేసు క్రీస్తులో, ఆయన నీ కోసం సిలువపై చేసిన కార్యంలో విశ్వాసముంచడానికి నిర్ణయం తీసుకోవడానికి సహాయపడే చిన్న ప్రార్థన కింద ఉంది. యేసు నీ కోసం చేసినదాన్ని నీవు స్వీకరించినట్లు ఒప్పుకోవడానికి, నీ పాపక్షమాపణ, పాపశుద్ధి పొందడానికి ఈ ప్రార్థన సహాయ పడుతుంది. ఈ ప్రార్థన కేవలం సూచనాత్మకం మాత్రమే. నీ సొంత మాటలలో కూడా నీవు ప్రార్థించవచ్చు.

*ప్రియమైన యేసు ప్రభువా, నీవు సిలువపై నాకోసం చేసిన కార్యాన్ని ఈ రోజు నేను అర్థం చేసుకున్నాను. నీవు నాకోసం మరణించావు, నీ ప్రశస్తమైన రక్తాన్ని నాకోసం చిందించి, నేను క్షమాపణ పొందేలా నా పాపాలకు పరిహారం చెల్లించావు. నీలో విశ్వాసముంచేవారు వారి పాపాలకు క్షమాపణ పొందుతారని బైబిల్ చెబుతుంది.*

*నేడు నీలో విశ్వాసముంచడానికి, నీవు సిలువపై నా పాపాల కోసం మరణించి, తిరిగి లేచావని నమ్మి నిన్ను స్వీకరించడానికి నేను నిర్ణయించుకుంటున్నాను. నా సత్క్రియల వల్ల నన్ను నేను రక్షించు కోలేను, మరొక మానవుడెవడూ నన్ను రక్షించలేడని నేనెరుగుదును. నా పాపాలకు క్షమాపణ నాకై నేను సంపాదించుకోలేను.*

*ఈ రోజు నీవు నా కోసం మరణించావనీ, నా పాపాలకు పరిహారం చెల్లించావనీ, మరణం గెలిచి తిరిగి లేచావనీ, నా హృదయంలో నమ్మి, నానోటితో ఒప్పుకుంటున్నాను, నీపై విశ్వాసంతో నా పాపాలకు క్షమాపణను, పాపశుద్ధిని స్వీకరిస్తున్నాను.*

*యేసూ, నీకు స్తోత్రాలు ! నిన్ను ప్రేమించడానికి, నిన్ను మరింతగా ఎరగడానికి, నీకు నమ్మకస్తునిగా జీవించడానికి నాకు సహాయం చేయి, ఆమేన్.*

DOWNLOAD THE FREE APP!

*Search for*
"All Peoples Church Bangalore"
in the App or Google play stores.

Available on the App Store

ANDROID APP ON Google play




*A daily 5-minute video devotional.*
*A daily Bible reading and prayer guide.*
*5-minute Sermon summary.*
*Toolkit with Scriptures on various topics to build faith and information to share the Gospel.*
*Resources with sermons, sermon notes, TV programs, books, music and more.*

*IF YOU LOVE IT, TELL OTHERS ABOUT IT!*

# ఆల్ పీపుల్స్ చర్చ్

# బైబిల్ కాలేజీ & మినిస్ట్రీ ట్రెయినింగ్ సెంటర్

బైబిల్ కాలేజీ & మినిస్ట్రీ ట్రెయినింగ్ సెంటర్ (ఎపిసిబిసి), బెంగళూరు, ఇండియా ఆత్మనింపుదల, ఆత్మాభిషేకంతో కూడిన ఆచరణాత్మక శిక్షణను అందిస్తూ, విద్యార్థులను పరిశుద్ధాత్మ యొక్క అసామాన్యమైన శక్తితో, స్వచ్ఛమైన సిద్ధాంత ప్రాతిపదికతో, మేధోపరంగా ఉత్తేజితమైన దేవుని వాక్య పఠనంలో శిక్షణ నిస్తుంది. దైవ స్వభావనిర్మాణం, లోతైన దేవుని వాక్య బోధన, శక్తివంతమైన సూచనలు, ఆశ్చర్య కార్యాలు, సూచకక్రియలు - ఇవన్నీ ప్రభువుతో మనం కలిగి ఉండే సన్నిహిత సంబంధంలో నుండి ప్రవహిస్తాయని మేము నమ్ముతాము.

ఎపిసి బైబిల్ కాలేజీలో స్వచ్ఛమైన బోధన మాత్రమే కాక ఆచరణాత్మకమైన దేవుని ప్రేమను, పరిశుద్ధాత్మ అభిషేకం, ఆయన సన్నిధిని, దేవుని సహజాతీత కార్యాలను గురించి నొక్కి చెప్పబడతాయి. అనేకమంది యువతీ యువకులు ఇక్కడ శిక్షణ పొంది, తమ జీవితాలలో దేవుని పిలుపును సంపూర్తి చేయడానికి బయటికి పంపబడ్డారు.

**మేము అందించే కోర్సులు**

**సర్టిఫికెట్ ఇన్ థియాలజీ & క్రిస్టియన్ మినిస్ట్రీ (సి.టిహెచ్.) లో ఒక సంవత్సరం కోర్సు**
**డిప్లొమా ఇన్ థియాలజీ & క్రిస్టియన్ మినిస్ట్రీ (డి.టిహెచ్) లో రెండు సంవత్సరాల కోర్సు**
**బేచిలర్ ఇన్ థియాలజీ & క్రిస్టియన్ మినిస్ట్రీ (బి.టిహెచ్) లో మూడు సంవత్సరాల కోర్సు**

వారం అంతా సోమవారం నుండి శుక్రవారం వరకు ఉ. 9.00 నుండి మ. 1.00 వరకు క్లాసులు జరుగుతాయి. స్థానికంగా ఉండేవారు, వివిధ వృత్తుల్లో పనిచేస్తున్నవారు, గృహిణులు ఈ క్లాసులకు హాజరై ఆ తరవాత మ. 1.00 నుండి తమ పనులకు వెళ్లవచ్చు. ఇక్కడే నివాసం ఉండాలని కోరే యువతీ యువకులకు ప్రత్యేకమైన హాస్టల్ వసతి సౌకర్యం ఉంది. వారం దినాల్లో మధ్యాహ్నం 2 గం. నుండి 5 గం. వరకు విద్యార్థులు ఫీల్డ్ వర్క్‌లో, ప్రత్యేకమైన సెమినార్లు, ప్రార్థన, ఆరాధన సమయాల్లో పాల్గొనేలా కార్యక్రమం ఉంటుంది. బయటి నుండి వచ్చే విద్యార్థులకు మధ్యాహ్నం క్లాసులు ఐచ్ఛికం. వారాంతంలో ప్రతి విద్యార్థి ఆయా స్థానిక సంఘాల్లో పరిచర్య చేయడానికి ప్రోత్సాహం అందిస్తాం.

ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేయడానికీ, కాలేజీ, కార్యక్రమాలు, ప్రవేశం విధి విధానాలు, బోధనా రుసుము మొదలైన వాటిని తెలుసుకోడానికీ, దరఖాస్తు ఫారం డౌన్‌లోడ్ చేసుకోడానికి మా వెబ్‌సైట్ **apcwobiblecollege.org** ని దర్శించండి.

ఎపిసి-బిసి నేషన్స్ అసోసియేషన్ ఫర్
థియలాజికల్ ఎక్రిడిటేషన్ (నాటా)
ద్వారా గుర్తింపు పొందినది

దేవుడు తన ఉద్దేశాలను ఈ భూమిపై నెరవేర్చుకోడానికి కొన్ని సందర్భాల్లో దేవదూతలను వాడుకొని ఉండవచ్చు గానీ ఎక్కువగా ఆ పనికి ఆయన మానవులనే వాడుకుంటాడు. అంటే, ఆయన ఉద్దేశాలు ఈ భూమి మీదకి వ్యక్తుల ద్వారా, అంటే నీ ద్వారా, నా ద్వారా విడుదల చేయ బడతాయన్న మాట.

నీవు దేవునితో నడిచే కొద్దీ ఆయన నీ ద్వారా ఈ భూమి పైకి విడుదల చేయాలని భావించిన ఉద్దేశాలను నీవు గ్రహించ గలుగుతావు. వాటిలో కొన్ని అత్యంత ప్రాముఖ్యమైనవి కావచ్చు. ఉదాహరణకి, ఒక కన్యక ద్వారా దేవుని కుమారుగు ఈ లోకంలోకి రావడం కావచ్చు. మరి కొన్ని ఇంత ప్రాముఖ్యం కాకపోయినా ఇంతవరకూ ఎవరూ వినని ఒక మారు మూల గ్రామంలో ఒక నర్సరీ స్కూలు స్థాపించడం లాంటి తక్కువ ప్రాముఖ్యమైన విషయాలు కావచ్చు. ఏదైనా దేవుని కార్యం ఈ భూమి మీదకి విడుదల కావడమే అవుతుంది.

దేవుని ఉద్దేశాలకు ఈ భూమి మీద జన్మనివ్వడం అనే అంశం గురించి ఈ గ్రంథం కొంత విలువైన అంతర్దృష్టిని కలిగిస్తుంది.

ఆశీష్ రాయిచూర్

All Peoples Church & World Outreach
# 319, 2nd Floor, 7th Main, HRBR Layout,
2nd Block, Kalyan Nagar, Bangalore 560 043
Karnataka, INDIA
Phone: +91-80-25452617
Email: contact@apcwo.org
Website: apcwo.org